


**హోలిస్పిరిట్ పవర్ మినిస్ట్రీస్, రేణిగుంట**

# కడుగుట

**మూలవాక్యము:-**

**యోహాను 13:8** పేతురు- నీవెన్నడును నా పాదములు కడుగరాదని ఆయనతో (క్రీస్తు) అనెను. అందుకు యేసు- నేను నిన్ను కడుగనియెడల నాతో నీకు పాలు లేదనెను.

**హిస్సోపుతో కడుగుట:- కీర్తన 51:2,7** నా దోషము పోవునట్లు నన్ను బాగుగా కడుగుము. నా పాపము పోవునట్లు నన్ను పవిత్రపరచుము.

నేను పవిత్రుడనగునట్లు హిస్సోపుతో నా పాపము పరిహరింపుము. హిమము కంటెను నేను తెల్లగా నుండునట్లు నీవు నన్ను కడుగుము.

**1. దృష్టి కోసం కడుగుకొనుట (కన్నులు):- యోహాను 9:7**

నీవు సిలోయము కోనేటికి వెళ్లి అందులో కడుగు కొనుమని చెప్పెను. సిలోయమను మాటకు పంపబడినవాడని అర్థము. వాడు వెళ్లి కడుగుకొని చూపు గలవాడై వచ్చెను.

**2. ఉపవాసంతో ముఖము కడుగుట (ముఖము):- మత్తయి 6:17**

ఉపవాసము చేయుచున్నట్టు మనుష్యులకు కనబడవలెనని కాక, రహస్యమందున్న నీ తండ్రికే కనబడవలెనని, నీవు ఉపవాసము చేయునప్పుడు నీ తల అంటుకొని, నీ ముఖము కడుగుకొనుము.

**3. భోజనమునకై చేతులు కడుగుట (చేతులు):- మత్తయి 15:2**

నీ శిష్యులు చేతులు కడుగుకొనకుండ భోజనము చేయుచున్నారే, వారెందు నిమిత్తము పెద్దల పారంపర్యాచారమును అతిక్రమించుచున్నారని అడిగిరి.

a. **నిర్దోషి అని చేతులు కడుగుట:- మత్తయి 27:24** పిలాతు అల్లరి ఎక్కువగుచున్నదే గాని తనవలన ప్రయోజనమేమియు లేదని గ్రహించి, నీళ్లు తీసికొని జనసమూహము ఎదుట చేతులు కడుగుకొని- ఈ నీతిమంతుని రక్తమును గూర్చి నేను నిరపరాధిని, మీరే చూచుకొనుడని చెప్పెను.

**కీర్తన 26:6** నిర్దోషినని నా చేతులు కడుగుకొందును. యెహోవా, నీ బలిపీఠము చుట్టు ప్రదక్షిణము చేయుదును.

**ద్వితియో 21:6-8** అప్పుడు ఆ శవమునకు సమీపమందున్న ఆ ఊరి పెద్దలందరు ఆ యేటి లోయలో మెడ విరుగ తీయబడిన ఆ పెయ్యపైని తమ చేతులు కడుగుకొని- మా చేతులు ఈ రక్తమును చిందింప లేదు, మా కన్నులు ఇది చూడ లేదు.

**4. పరిచర్యలో ఇతరుల పాదాలు కడుగుట (పాదాలు):- యోహాను 13:5**

అంతట పళ్లెములో నీళ్లు పోసి శిష్యుల పాదములు కడుగుటకును, తాను కట్టుకొనియున్న తువాలుతో తుడుచుటకును మొదలుపెట్టెను.

**యోహాను 13:6** ఇట్లు చేయుచు ఆయన సీమోను పేతురు నొద్దకు వచ్చినప్పుడు అతడు ప్రభువా, నీవు నా పాదములు కడుగుదువా? అని ఆయనతో అనెను.

a. **భోధకుడు శిష్యుల పాదాలు కడుగాలి:- యోహాను 13:14** కాబట్టి ప్రభువును బోధకుడనైన నేను మీ పాదములు కడిగిన యెడల మీరును ఒకరి పాదములు ఒకరు కడుగవలసినదే.

**5. పాపం క్షారంతో కడుగుట (దేహమంతా):- యిర్మీయా 2:22**

నీవు క్షారముతో కడుగుకొనినను విస్తారమైన సబ్బు రాచుకొనినను నీ దోషము మరక వలె నాకు కనబడుచున్నది; ఇది ప్రభువగు యెహోవా వాక్కు

**6. పాపములు కడుగుట (పాపములు):- అపొ.కా 22:16**

గనుక నీవు తడువు చేయుట ఎందుకు? లేచి ఆయన నామమును బట్టి ప్రార్థన చేసి బాప్తిస్మము పొంది నీ పాపములను కడిగి వేసికొనుమని చెప్పెను.

**7. గాయము కడుగుట (గాయములు):- అపొ.కా 16:33**

రాత్రి ఆ గడియలోనే అతడు వారిని తీసికొని వచ్చి, వారి గాయములు కడిగెను; వెంటనే అతడును అతని ఇంటి వారందరును బాప్తిస్మము పొందిరి.

**8. ఆత్మ యందు కడుగబడుట (ఆత్మ):- 1 కొరింథీ 6:11**

మీలో కొందరు అట్టి వారై యుంటిరి గాని, ప్రభువైన యేసు క్రీస్తు నామమునను మన దేవుని ఆత్మ యందును మీరు కడుగబడి, పరిశుద్ధపరచబడినవారై నీతిమంతులుగా తీర్చబడితిరి.

**Negetive:-**

1. **సామె 30:12** తమ దృష్టికి తాము శుద్ధులై తమ మాలిన్యము నుండి కడుగబడని వారి తరము కలదు.

**హెచ్చరికలు:-**

**1. కుక్క పంది కడుగబడినా ప్రయోజనం లేదు:- 2 పేతురు 2:22** కుక్క తన వాంతికి తిరిగినట్టును, కడుగబడిన పంది బురదలో దొర్లుటకు మళ్లినట్టును అను నిజమైన సామితె చొప్పున వీరికి సంభవించెను.

**అ) కుక్క, పంది దుష్టులైన పనివారికి సాదృశ్యం:-** ఫిలిప్పి 3:2 కుక్కల విషయమై జాగ్రత్తగా ఉండుడి. ఈ దుష్టులైన పనివారి విషయమై జాగ్రత్తగా ఉండుడి, ఈ ఛేదన నాచరించువారి విషయమై జాగ్రత్తగా ఉండుడి.

**ఆ) కుక్కకు పరలోకంలో ప్రవేశం లేదు:-** కుక్కలును మాంత్రికులును వ్యభిచారులును నరహంతకులును అబద్ధమును ప్రేమించి జరిగించు ప్రతివాడును వెలుపటనుందురు.

విశ్వాసి లేక శిష్యుడు ప్రభువు చేత కడుగబడాలి:

**4. యోహాను 13:8** పేతురు నీవెన్నడును నా పాదములు కడుగరాదని ఆయనతో అనెను. అందుకు యేసు నేను నిన్ను కడుగని యెడల నాతో నీకు పాలు లేదనెను.

**5. యోహాను 13:10** యేసు అతని చూచి స్నానము చేసినవాడు పాదములు తప్ప మరేమియు కడుగుకొన నక్కరలేదు, అతడు కేవలము పవిత్రుడయ్యెను. మీరును పవిత్రులు కాని మీలో అందరు పవిత్రుల కారనెను.

**కడుగబడాలి:-**

ఇశ్రాయేలీయులకు దేవుడు ప్రత్యక్షమైయేంత వరకు శరీర శుద్ధి మాత్రమే బాగుగా తెలుసు. యాకోబు తిరుగు ప్రయాణంలో తన కుటుంబీకులకు శుద్ధి చేసుకోమని చెప్పినప్పుడు విగ్రహములు పారవేయవలెను. అనిన సత్యము నేర్పించాడు. దేవుడు మోషే ద్వారా ప్రత్యక్ష గుడారము ఏర్పాటు చేసినప్పుడు ఆవరణములో ఇత్తడి గంగాళమును ఏర్పాటు చేసి దేహ శుద్ధి నేర్పించాడు. ఇది క్రొత్త నిబంధన కాలంలో శద్దీకరణాచారానికి, బాప్తీస్మానికి సాదృశ్యం. పాత, క్రొత్త నిబంధనలలో దేవుడు శుద్ధి గురించి నేర్పించినప్పుడు అది ఆత్మ సంబంధమైనది అని కూడ గ్రహించాలి.

యూదుల శుద్ధికరణ ఆచారాన్ని జాగ్రత్తగా పాటించేవారు. యేసు క్రీస్తు పాత్రల వెలుపటి శుద్ధి (శరీర శుద్ధి) మాత్రమే కాక పాత్ర లోని శుద్ధి గురించి కూడ (అంతరంగ శుద్ధి) గురించి నేర్పించారు.

**ఇత్తడి గంగాళము:-**

ప్రత్యక్ష గుడారములోని ఇత్తడి గంగాళము వద్ద లేవీయులు, పాపము చేసినవారు తమను తాము శుద్ధి చేసుకొని బలులు అర్పించవలసిన వారైయున్నారు. క్రొత్తనిబంధన కాలంలో హృదయ శుద్ధి, ఆత్మ శుద్ధి చేసుకొంటేనే ఆత్మ సంబంధమైన బలులు అర్పించటానికి అర్హులు.

**బాప్తీస్మం:-**

పాత నిబంధన కాలంలో పాపము చేసిన ప్రతిసారీ, బలులు అర్పించే ప్రతిసారి తమను తాము శుద్ధి చేసుకోవాలి. కాని క్రొత్త నిబంధన కాలంలో ఒకేసారి బాప్తీస్మము పొంది మరెన్నడు నీటి చేత సంపూర్ణంగా కడుగబడవలసిన అగత్యము లేకుండా వాక్యము చేత, ఆత్మ చేత, శ్రమల చేత కడుగబడ వలసిన ఆవస్యకత నొక్కి వక్కాణించబడింది. ఇలా అనుదినము అంతరంగ శుద్ధి చేసుకోవడమే రూపాంతరము అని కూడ చెప్పవచ్చు. మనమందరము రూపాంతర అనుభవములోనికి వెళ్లటానికి పరిశుద్ధాత్మ దేవుడు సహాయము దయ చేయును గాక.

ఆమేన్... ఆమేన్... ఆమేన్...